

నిబంధనలకు నీళ్లు

పాఠశాలల్లో నిబంధనలు పాటించాలి



జిల్లా వ్యాప్తంగా ఉన్నటు వంటి ప్రైవేటు పాఠశాలల్లో నిబంధనలు పాటించాలి. నియమ నిబంధనలు పాటికపోతే సంబంధిత పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటాం. అవసరమైతే పాఠశాలలను కూడా సీజ్ చేస్తాం.

- వెంకట రంగారెడ్డి, డిఇఒ.

- ఇష్టారాజ్యంగా ప్రయివేటు పాఠశాలల నిర్వహణ- కన్నెత్తి చూడని అధికారులు

నాలుగు ఇరికిరుకు గదులు, భవనాల్లో తరగతులు... ఇదీ చాలా ప్రయివేట్ పాఠశాలల తీరు. నిబంధనలను పక్కనపెట్టి కనీసం విద్యార్థులకు మైదానం లేకుండా పాఠశాలలను అడ్డగోలుగా నడిపేస్తున్నారు. వాటిని పర్యవేక్షించాల్సిన అధికారులు పైపైన తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి...



ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

విద్యాధికారులు మాముళ్ల మత్తులో మునిగి ప్రయివేట్ పాఠశాలలకు అడ్డగోలుగా అనుమతులు ఇస్తున్నారు. ప్రయివేట్ పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా అనుమతులు ఇస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని కాలరాస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 30 శాతం ప్రయివేట్ పాఠశాలలు కనీస నిబంధనలను పాటించడం లేదు. తరగతి గదుల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. వెలుతురు, గాలితో పాటు శుభ్రత ఉండాలి. చాలా పాఠశాలల్లో రేకుల భవనాలే తరగతి గదులుగా కొనసాగుతున్నాయి. ఎలాంటి వెలుతురు ఉండడం లేదు. 40 శాతం ప్రయివేట్ పాఠశాలల్లో పిల్లలకు ఆడుకోవడానికి కూడా మైదానం లేదు. అనుమతుల సమయంలో విద్యాశాఖ చేతివాటం వల్ల విద్యార్థులకు క్రీడా సౌకర్యాలు ఎండమావిగా మారుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో పాఠశాలల్లో 1000 చదరపు మీటర్లు, గ్రామీణ, ఇతర ప్రాంతాల్లో 2000 చదరపు మీటర్ల ఆటస్థలం తప్పని సరిగా ఉండాలి. పాఠశాల పక్కా భవనంలో నిర్వహించాలి. కానీ చాలా పాఠశాలలు రేకుల షెడ్డులో నిర్వహిస్తున్నాయి. జిల్లా కేంద్రానికి సమీపంలోని ఓ పాఠశాల గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌కు సమీపంలో ఉండటంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందో అని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు.

విద్యాహక్కు చట్టం ఏం చెబుతోంది..

విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12 ప్రకారం ప్రతి ప్రయివేట్ పాఠశాల యాజామాన్యం 25 శాతం సీట్లలో ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం, వార్షిక ఆదాయం రూ.60 వేలలోపు ఉన్నవారి పిల్లలకు 6 శాతం, అనాథలకు 5 శాతం సీట్లు కేటాయించి ఉచిత విద్యనందించాలి. ప్రయివేట్ పాఠశాలలు అమలు చేయకపోవడంతో పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. సెక్షన్ 13 ప్రకారం విద్యార్థులను పాఠశాలలో చేర్పించుకునేందుకు ఎలాంటి పరీక్షలూ నిర్వహించకూడదు. కానీ కొన్ని పాఠశాలలు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తూ తల్లిదండ్రుల నుంచి డబ్బు మింగుతున్నాయి. సెక్షన్ 23 ప్రకారం డిఎడ్, బిఎడ్ పూర్తి చేసిన వారిని ఉపాధ్యాయులుగా నియమించాలి. కానీ చాలా పాఠశాలలు పది, ఇంటర్, డిగ్రీ చదివిన వారితో పాఠాలు బోధిస్తున్నాయి. ప్రయివేట్ పాఠశాలల యాజమా న్యాలు ఈ నిబంధనలను పాటించకుండా దోపిడీకి పాల్పడుతున్నా, ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప, వారిపై చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. విద్యాధికారులు పర్యవేక్షణను గాలికొదిలేయడంతో ప్రయివేట్ యాజమాన్యాలు, కార్పొరేట్ బడులు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నాయి.

కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకే చోట ఉండాలి: కలెక్టర్

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

కుటుంబంలో ఉన్న సభ్యులందరి ఓట్లన్నీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆడుదాం ఆంధ్రా కర్నూలు అర్బన్, హాలహర్వి, కోడుమూరు, పెద్దకడబూరు, కోసిగి మండలాల్లో ప్లేయర్ రిజిస్ట్రేషన్‌లు చేయించడంలో చాలా వెనుకబడి ఉన్నాయన్నారు. ఉపాధిహామీ కింద నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులు కల్పించాలని కలెక్టర్ ఎంపిడిఒలను ఆదేశించారు. హోళగుంద, పెద్దకడబూరు, కోసిగి, ఆలూరు, పత్తికొండ మండలాలలో ప్రోగ్రెస్ తగ్గిందని, పురోగతి సాధించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.
రీ సర్వేకు సంబంధించి వెల్దుర్తి, కల్లూరు, పత్తికొండ, తుగ్గలి, దేవనకొండ మండలాల తహశీల్దార్లను కలెక్టర్ ప్రశ్నించారు. వెల్దుర్తి మండల సర్వేయర్ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరు కాకపోవడంతో అతని మీద తగిన చర్యలు తీసుకోవాలని ఎడి సర్వేయర్‌ను ఆదేశించారు. హౌసింగ్‌కు సంబంధించి మెగా కంప్లీషన్ డ్రైవ్‌లో మండల వారీగా ఇళ్ళ నిర్మాణాల లక్ష్యాలను కేటాయించడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ రీ సర్వే పనులలో పెండింగ్ లో ఉన్న 24 వేల స్టోన్ ప్లాంటేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత డివిజనల్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోవర్‌కు 100 స్టోన్స్ ప్లాంటేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎడి సర్వేయర్‌కు సూచించారు. పెండింగులో ఉన్న భూ హక్కు పత్రాల పంపిణీ బుధవారం నాటికి పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.



'వీసీ'లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సృజన



రౌండ్ టేబుల్ సమావేశంలో ఆవాజ్ కమిటీ నేత ఇక్బాల్ , వేదికపై మన్సూర్ రహ్మాన్, తదితరులు

ఉర్దూ వర్సిటీ అభివృద్ధి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో ఆవాజ్ కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ అభివృద్ధి పట్ల వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని ఉస్మానియా కళాశాల రిటైర్ ప్రొఫెసర్ డాక్టర్ మన్సూర్‌రెహ్మాన్ అన్నారు. సోమవారం కర్నూలు ఉర్దూగర్ షాదిఖానాలో ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ అబ్దుల్ హక్ యూనివర్సిటీ స్థలాన్ని రక్షించాలని విశ్వవిద్యాలయ అభివృద్ధిని కాంక్షిస్తూ ఆవాజ్ నగర కమిటీ అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను తెలిపారు. ముఖ్య అతిథి రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ మన్సూర్ రెహ్మాన్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక ముస్లిం మైనార్టీలు జనాభా కలిగిన కర్నూలు జిల్లాలో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ఎంతో సంతోష దాయకం అనుకున్నా మాకు పిడుగు లాంటి వార్త ఆశ్చర్యానికి, గంధర గోళానికి గురి చేసిందన్నారు. ఇటీవల పత్రికల్లో వచ్చిన వార్తలను చూస్తే వైసిపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీల పట్ల ఏమాత్రం ప్రేమ కలిగిందో అవగతమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే ఏకైక ఉర్దూ యూనివర్సిటీ కర్నూలులో ఉంటే అభివద్ధి పథంలో నడిపించాల్సిన వైసిపి ప్రభుత్వం పర్యాటన శాఖకు లేదా కుడాకు అప్ప చెప్పాలని చూస్తుందన్నారు. ఇంటర్నల్ మీటింగ్ జరిగినట్టు వార్తలు వస్తున్నాయని అన్నారు. ఈ యూనివర్సిటీ స్థలాన్ని కాజేయాలని కొందరు ప్రయత్నం చేస్తున్నారన్నారు. కర్నూలు జిల్లాలో వేరొకరు సమీపాన ఉన్న ఈ యూనివర్సిటీ 2016లో అప్పటి ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు రూ.100 కోట్ల కాంపౌండ్ వాల్ నిర్మాణంతో పాటు ఇతర నిర్మాణం కోసం మొదటిగా సాంక్షన్ చేసిన డబ్బులే తప్ప మొండి గోడలు నిర్మాణమైన ఉన్నాయే తప్ప వైసిపి ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని విమర్శించారు. ప్రభుత్వం ఒకసారి యూనివర్సిటీ కోసం ఇచ్చిన స్థలాన్ని కలెక్టర్ గెజిట్ ద్వారా ఇచ్చిన తర్వాత ఒక ఇంచు కూడా వేరే అవసరాల కోసం వాడడానికి ఎవరికి హక్కు లేదని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా మాట్లాడుతూ వాస్తవికంగా విద్యార్థి సంఘంగా తాము ఈ యూనివర్సిటీ అభివృద్ధి కోసం పోరాడాలని, ఆవాజ్ కమిటీ నాయకత్వం సమస్యగా భావించి రౌండ్ టేబుల్ ఏర్పాటు చేయడం ఎంతో అభనందినీయమన్నారు. ప్రభుత్వం అటువంటి దురాలోచనను ఏదైనా యూనివర్సిటీ పట్ల ఉంటే మానుకోవాలని డిమాండ్ చేశారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒక వైపు విద్యార్థులకు విద్యను దూరం చేయడానికి ఏమేం అవకాశాలు ఉన్నాయో అవన్నీ వినియోగిస్తుందని అందులో భాగంగానే జాతీయ నూతన విద్యా విధానాన్ని వైసిపి ప్రభుత్వం బిజెపి విధానాలను తూచా తప్పకుండా పాటిస్తుందని ఆందోళన చెందారు. ఆవాజ్ కమిటీగా రాబోయే కాలంలో ఎటువంటి ఆందోళన పోరాటాలు చేసిన ఎఐఎస్ఎఫ్‌గా మేము మద్దతుగా ఉంటామని తెలిపారు. ఆవాజ్ నగర ఉపాధ్యక్షులు నాసిర్ అహ్మద్, ఆవాజ్ గౌరవ అధ్యక్షులు ఇస్మాయిల్, హమీద్, ఎస్ఐఒ నాయకులు సయ్యద్ అహ్మద్ చోటు భాయ్, మహబూబ్ బాషా, అబ్దుల్ దేశాయ్, ఇలియాస్, మూసా మియా, షేక్ అబ్దుల్ నయీమ్ ,హనీఫ్ జమాతే ఇస్లాం హింద్ నాయకులు, చాంద్ బాషా హాఫీస్ అల్లా బకాష్, హాఫీస్ చాంద్ భాషా, ఆవాజ్ నగర ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ షరీఫ్ లు పాల్గొన్నారు.

నకిలీ సర్టిఫికెట్ల దందాను అరికట్టండి

డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆర్‌విపిఎస్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పశుసంవర్ధక శాఖ ఉద్యోగాల భర్తీలో నకిలీ సర్టిఫికెట్ల దందాను అరికట్టాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్‌లు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం సమీపంలో నకిలీ సర్టిఫికెట్ల దందాను అరికట్టాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ, ఆర్‌పిఎస్ నాయకులు రాఘవేంద్ర, రంగప్ప, అబ్దుల్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం గ్రామ సచివాలయంలో అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్(ఏ హెచ్ ఏ) పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేశారని, దీనిలో భాగంగా రెండు సంవత్సరాల వెటర్నరీ పాలిటెక్నిక్, డైరీ సైన్స్, ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సులను క్వాలిఫికేషన్‌గా నిర్ణయించారన్నారు. కర్నూలు జిల్లాలో , రాష్ట్రంలో చాలా ఎక్కువ సంఖ్యలో నిరుద్యోగులు ఒక్కొక్కరు రూ.ఒక లక్ష నుంచి రెండు లక్షల వెచ్చించి భారత్ సేవక్ సమాజ్ అనే సంస్థ ద్వారా నకిలీ ధ్రువపత్రాలు కొనుగోలు చేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారన్నారు. పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు రెగ్యులర్ ప్రాతిపదికన రెండు సంవత్సరాల డైరీ ఒకేషనల్ కోర్సును ఏకకాలంలో పూర్తిచేసినట్లు ప్రభుత్వాన్ని , ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఉద్యోగాలను నిర్వహిస్తూనే రెగ్యులర్ కోర్స్‌గా ఉన్న డైరీ సైన్స్, ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సును ఎలా పూర్తి చేశారో వారికి వెయిటేజీ 15 మార్కులను ఎలా ఇస్తున్నారో ప్రభుత్వ అధికారులు , రాష్ట్ర సంచాలకులు డాక్టర్ అమరేంద్ర కుమార్ తెలపాలని కోరారు. చాలామంది కోర్సులు పూర్తి చేయకుండానే నకిలీ సర్టిఫికెట్లను కొని ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అలాంటి వారిని నకిలీ సర్టిఫికెట్లను జారీ చేసిన సంస్థలను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు జిల్లా జాయింట్ కలెక్టర్, ఫస్ట్ సంవార్తకు శాఖ జాయింట్ డైరెక్టర్లు కలిసి వినతిపత్రం అందజే శారు. రాయలసీమ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న, రాయలసీమ యువజన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వివి నాయుడు, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అశోక్ పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఎస్ఎస్ఎ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేసే ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు జె.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం సమీపంలో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జెఎసి ఆధ్వర్యంలో ఆవేదన దీక్ష లో భాగంగా నిరసన తెలిపారు. జె.నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్షలో పనిచేసే ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని పాదయాత్రల సందర్భంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. ఆ హామీ అమలు చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ఎంటిఎస్ మూడు జీవో తెచ్చి వేతనాలు పెంచుతానని ఉద్యోగులను మోసం చేశారన్నారు. ఇప్పటికీ వారికి వేతనాలు సరిగ్గా చెల్లించడం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట రంగారెడ్డి , సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. సిఐటియు నాయకులు సాయిబాబా, విజయ్, సుధాకరప్ప, నరసింహులు మద్దతు తెలిపారు. జిల్లా నాయకులు రాజు, మధుమోహన్, దివ్యవాణి ,ఖాజా, శేఖర్, మధు కురినిసా తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నేతలు



సాయుధ దళాల కుటుంబాలకు సహకరించాలి : జెసి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

దేశ రక్షణకు నిరంతర సేవలు అందిస్తూ యుద్ధంలో మరణించిన, పదవి విరమణ గావించిన సాయుధ దళాల కుటుంబాల సంక్షేమానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పిలుపునిచ్చారు. సోమవారం త్రిసాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా సాయుధ దళాల పతాక స్టిక్కర్స్ , కార్ ఫ్లాగ్స్ ను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రతి ఏడాది డిసెంబర్ 7న దేశవ్యాప్తంగా సాయుధ దళాల పతాక దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రత్యేక నిధికి విరివిగా విరాళాలు అందించాలన్నారు. సాయుధ దళాల కుటుంబాలను ఆదుకునేందుకు అధికారులు సిబ్బంది విరాళాలు అందించాలన్నారు. జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి రత్న రూత్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-మద్దికేర

మద్దికేర మండలం పేదల ఇంటి నిర్మాణంలో అక్రమాలకు పాల్పడుతున్న హౌసింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదల ఇంటి నిర్మాణంలో హౌసింగ్ అధికారులు వేలాది రూపాయలు లంచం తీసుకుంటూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. లంచం ఇవ్వని లబ్ధిదారులకు బిల్లులు చెల్లించకుండా జాప్యం చేస్తున్నారన్నారు. అప్పులు చేసి ఇల్లు కట్టుకుంటున్న పేదలకు అండగా ఉండాల్సిన అధికారులు అక్రమాలకు పాల్పడుతూ ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి హౌసింగ్ ఇంటి నిర్మాణంలో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

ప్రజాశక్తి-మద్దికేర

మద్దికేర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్‌లో భవిత సెంటర్లో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి ఎం.రంగస్వామి మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో పాటు విభిన్న ప్రతిభావంతులు కూడా వారికి కల్పించిన ప్రత్యేక సదుపాయాలను, ప్రత్యేక చట్టాల ద్వారా పొంది ఉన్నత స్థానానికి ఎద గాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే అన్ని సౌకర్యాలను పొంది, సాధారణ విద్యార్థులతో పోటీపడి ఎదగాలని సూచించారు. ఐఇఆర్‌టి ఉపాధ్యాయులు రాజేశ్వర్‌రెడ్డి, మాధవిలత ,ప్రధానోపాధ్యాయుడు డి.ఆంజనేయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఇఒ రంగస్వామి

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు : హాఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ.హఫీజ్ ఖాన్ అన్నారు. 24వ వార్డ్ 60వ, 61వ సచివాలయం పరిధిలో లక్ష్మీనగర్, పాలకొట్టాలు వీధిలో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్‌కు పూలదండలు బొకేలతో వాడు నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అమలు చేస్తున్నారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం మన వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన పైప్‌లైన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జిల్లా ప్రధానకార్యదర్శి సయ్యద్ అసిఫ్, డిష్‌రాజు, సునీల్, సుచరిత, అర్చన్, అబ్బాస్ అలీ, అనీస్‌ఖాన్, కల్పన, మధు, పి.కిషోర్, మల్లికార్జున్‌రెడ్డి, ముఖ్య నాయకులు వైసిపి నాయకులు, సచివాలయం సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులే వైసిపిని సాగనంపుతారు

కర్నూలు జిల్లా అధ్యక్షులు బి టి నాయుడు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాబోయే ఎన్నికలలో వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు, విద్యార్థులే ఇంటికి సాగనంపుతారని టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో ఓ విద్యార్థి మేలుకో భవిష్యత్తు కాపాడుకో కార్యక్రమం నిర్వహించారు. కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు ఎమ్మెల్సీ బిటి నాయుడు ,నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజ శేఖర్ టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, టిడిపి నాయకులు నాగేశ్వర యాదవ్, రామ్‌పుల్లయ్య యాదవ్, నర్సింహులు యాదవ్, నరసింహులు తదితర నాయకులు కర పత్రాలను విడుదల చేశారు. విద్యార్థులకు అందచేసి జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న విద్య వ్యతిరేక నిర్ణయాలు, విద్య వ్యతిరేక జిఒల ద్వారా లక్షల మంది విద్యార్థులను నట్టేట ముంచారని బిటి నాయుడు విద్యార్థులకు వివరించారు. బిటి నాయుడు, టిఎన్ఎస్ ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, కార్యదర్శి పెద్దయ్య, నగర అధ్యక్షులు రాజ కుమార్ మాట్లాడుతూ విద్య వ్యవస్థను పాతాళానికి తొక్కిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని అన్నారు. కెజి నుండి పిజి దాకా ఉచిత విద్య అందిస్తామని కంసమామగా తయారయ్యారన్నారు. ప్రతి ఏటా ఉద్యోగ క్యాలెండర్ అని యువత ను నట్టేట ముంచారని తెలిపారు. విద్యార్థులే రానున్న ఎన్నికలలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించుతారాని హెచ్చరించారు. బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి మహేష్ గౌడ్, కర్నూలు టిడిపి నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్, యువ నాయకులు కిషోర్ కుమార్, కుంపటి కృష్ణ, భరత్, శేక్షావలి, టి ఎన్ఎస్ఎఫ్ నాయకులు బిటి.రామచంద్ర నాయుడు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న బిటి నాయుడు, తదితరులు

బోయలను మోసం చేసిన జగన్ : వాల్మీకి యువసేన

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

వాల్మీకి బోయలను రాష్ట్ర ముఖ్యమంత్రి నమ్మించి మోసం చేశారని ఎపి వాల్మీకి యువసేన రాష్ట్ర అధ్యక్షులు వినోద్ కుమార్ అన్నారు. కర్నూలు టౌన్ లో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి యువసేన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వినోద్ కుమార్ మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాల్మీకును , బోయలను ఎస్‌టిలుగా గుర్తిస్తామని ముఖ్యమంత్రి నమ్మించి మోసం చేశారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లయినా ఎటువంటి చర్యలు తీసుకోకపోగా వాల్మీకి బోయలను మభ్యపెట్టాలనే ఉద్దేశంతో గత సంవత్సరం వన్ మెన్ కమిషన్ పేరుతో శామ్యూల్ ఆనంద్ కుమార్‌ను నియమించి జిల్లాల వారీగా విభజించి ఎందుకు పనికిరాని ఒక రిపోర్ట్ తయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించి రాష్ట్ర ప్రభుత్వ చేతులు దులుపుకుందన్నారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన రాజకీయాల పార్టీలు వాల్మీకి బోయలను విస్మరించినందుకే గద్దె దింపడంలో వాల్మీకి/బోయలు పోషించిన కీలక పాత్ర ను గుర్తు చేశారు. రానున్న పార్లమెంట్ సమావేశాలలో వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు బిల్లును పెట్టి కేంద్రప్రభుత్వం పైన ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడూరు శేష శ్రీనివాసులు మాట్లాడారు. రాష్ట్ర సహాయకార్యదర్శి సాయికుమార్, కోడుమూరు నియోజకవర్గ అధ్యక్షులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శులు రంగస్వామి నాయుడు, బోయ ప్రశాంత్, నగర అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, బోయ పాండు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వినోద్‌కుమార్



తుగ్గలిని కరువు మండలంగా ప్రకటించాలి

సిపిఐ ఆధ్వర్యంలో రిలే దీక్షలు-మద్దతు ప్రకటించిన సిపిఎం

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేదాకా ఉద్యమాలు ఆగవని జడ్‌పి మాజీ కోఆప్షన్ మెంబర్ నబి రసూల్ అన్నారు. సోమవారం తుగ్గలి తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు, పలువురు రైతులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షలనకు సిపిఎం పూర్తి మద్దత్తు ప్రకటించింది. ఈ సందర్భంగా నబి రసూల్ మాట్లాడుతూ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ గత నెలలో అన్ని ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేశామన్నారు. ఆ సమయంలో అధికారులు మండలాన్ని కరువు మండలంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అధికారులు ఇంతవరకు కరువు మండలంగా ప్రకటించకపోవడంతో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామన్నారు. కరువు మండలంగా ప్రకటించేదాకా ఉద్యమాలు ఆగవని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు, సిపిఐ నాయకులు రోల్లపాడు వెంకటేశు, ఉమాపతి, పీరా వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : సిఎం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : తుఫాన్ ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సిఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం సిఎం క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ఎస్‌పి ఇతర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్లో నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఎస్‌పి కృష్ణ కాంత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తుఫాన్ వల్ల ఎలాంటి నష్టాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు సాగుచేసిన ధాన్యాన్ని ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేస్తుందన్నారు.

పోలింగ్ బూతులను ఎస్ఐ తనిఖీ

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలోని కంభదహాల్ లో ఎస్ఐ మన్మథ విజయ్ సోమవారం పోలింగ్ బూతులను తనిఖీ చేశారు. ఇక్కడే ముందుగా కార్డన్ సర్చ్ నిర్వహించి గ్రామస్తులతో సమీక్షించి మాట్లాడారు. గొడవలకు దూరంగా ఉండాలని, పిల్లలను చదివించుకొని సమాజంలో మంచిగా మెలగాలని సూచించారు. అనంతరం పోలింగ్ కేంద్రాలు ఓటర్లకు సౌకర్యంగా ఉండేలా తగు దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.



యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యుల ఎన్నికపై హర్షం

ప్రజాశక్తి - ఆదోని

యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్‌కు ఆదోని డివిజన్ ప్రాంతం నుండి జిల్లా సహాధ్యక్షులుగా బి జీవిత, జిల్లా కార్యదర్శిగా టీ గాది లింగప్ప, జిల్లా ఆడిట్ కన్వీనర్‌గా జి శ్రీనివాసులు, ఆడిట్ సభ్యులుగా ఎం మల్లికార్జున, వై రామాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు ఆదోని డివిజన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆదోనిలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం లో వారు మాట్లాడుతూ యునియన్‌లో పదోన్నతి పొందిన నాయకులు సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలని ఆకాంక్షించారు.


జిల్లా కార్యవర్గానికి ఎంపికైన నేతలు

నెరవేరిన పేదోడి సోంతింటి కల : ప్రదీప్ రెడ్డి


రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేసిన ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

పేదోడి సోంతింటి కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వైసిపి రాష్ట్ర యువనేత వై. ప్రదీప్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని చెట్నేహళ్లి గ్రామంలో శారదమ్మ, లక్ష్మన్న దంపతులు రాష్ట్ర ప్రభు త్వం మంజూరు చేసిన నిధులతో నూతనంగా నిర్మించిన ఇంటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయనకు బీరప్ప గుడి వద్ద నుంచి ఉరేగింపు నిర్వహించి పూల వర్షం కురిపిస్తూ బాణ సంచా పేల్చి గజమాల తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడారు. ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం నుంచి ఖచ్చితంగా మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ అంజ నేయులు, ఉప సర్పంచ్ వీరనాగప్ప, ఎంపీటీసీ సభ్యుడు రామాంజనేయులు, నాయకులు అల్లింగప్ప, తిక్కస్వామి బంగారు బాబు, వెంకటేష్, నాగేంద్ర, గోవిందు.తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో 'రావూస్' జయభేరి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాయలసీమ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ సెకండ్, ఫోర్త్ సెమిస్టర్ల ఫలితాలలో పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు జయభేరి మోగించారు. వారిని కళాశాల సీఈవో తిరుమలరెడ్డి, సీవోవో సృజన రెడ్డి సోమవారం అభినందించారు. ఎమ్మిగనూరు టౌన్ టాపర్లుగా రావూస్ విద్యార్థులు ప్రతిభ చాటారు. బిఎస్సీలోని బిజెడ్సి నాలుగవ సెమిస్టర్‌లో షేక్.ఆరిఫాబాన్ 9.8, బి. సంధ్యరాణి 9.2, ఎంపీసియస్‌లో కె.వీణ 9.2, ఎన్. రుక్సానాబాను 9.1, తదితర విద్యార్థులు అత్యధిక మార్కులు జీపిఏలతో గ్రూప్ టాపర్లుగా నిలిచారు. సెకండ్ సెమిస్టర్ల ఫలితా లలో ఎంఎస్సీఎస్‌లో 85 శాతం, ఎంపీసీఎస్‌లో 95 శాతం, బీజెడ్సీలో 60 శాతం, బికాంలో 75 శాతం, బిఏలో 85 శాతం, బిబిఏలో 55 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే ఫోర్త్ సెమిస్టర్‌లో ఎంఎస్సీఎస్‌లో 90శాతం, ఎంపీసీఎస్ లో64 శాతం, బీజెడ్సీలో 60 శాతం, బికాంలో 62 శాతం, బిఏలో 61 శాతం, బిబిఏలో 70శాతం ఉత్తీర్ణత సాధించారు. డిగ్రీ సెకండ్, ఫోర్త్ సెమిస్టర్ల ఫలితా లలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ ఇర్ఫాన్, నోడల్ ఆఫీసర్ రాఘవేంద్ర, అధ్యాపకులు వెంకటేష్, నూర్ బాషా, పవిత్ర,నందిని, జయలక్ష్మి, అన్నపూర్ణ, మాధురి, విజయ్ కుమార్, నరసింహులు, మనోవెంకట్, రామకృష్ణ, విజయ రాజు, గోరంట్ల, పాల్ రాజ్, వీరేష్, మనోహర్,ధనుంజయ, గోవిందు, ప్రత్యేకంగా అభినందించారు.


టౌన్ టాపర్ గా సాధించిన రావుస్ విద్యార్థులు

స్పందన సమస్యలకు సత్వర పరిష్కారం : సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - ఆదోని

లబ్ధిదారుల నుంచి స్వీకరించిన అర్జీలను గడువులోగా పరిష్కరించాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పరిష్కార వేదిక స్పందన కార్యక్ర మంలో డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల లబ్ధిదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. బాధితులు అడిగిన సమస్యకు అర్థమయ్యే విధంగా ఎండార్స్‌మె ంట్ ఇవ్వాలన్నారు. ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరిస్తే బియాండ్ ఎస్-ఎల్ఏ అర్జీలు ఉండవన్నారు. అర్జీదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకో కుండా సమస్య పరిష్కారం అవుతుందా లేదా స్పష్టంగా అర్జీదారునికి అర్థమ య్యేవిధంగా వివరించాలన్నారు. ఈ కార్యక్రమ ంలో పరిపాలన అధికారి గోవింద్ సింగ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, డిఎల్‌డిఓ నాగేశ్వరరావు, డిఎల్‌పిఓ శ్రీనివాసులు, ఆర్టీసీ డిపో మేనేజర్ మహమ్మద్ రఫీ, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ లక్ష్మీనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చేతన్ ప్రియ, ఉప తహశీల్దార్ వలి బాష, కౌసర్ బాను పాల్గొన్నారు.

'ల్యాండ్ టైటిలింగ్ చట్టం' ఉపసంహరించుకోవాలి

ఉధృతం చేసిన న్యాయవాదుల ఆందోళన



సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న న్యాయవాదులు

చేస్తున్న న్యాయవాదులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ది ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని వెంటనే ఉపసహరించుకోవాలని సీనియర్ న్యాయవాది మన్సూర్ అహ్మద్ జీవన్ సింగ్ కోరారు. ఆందోళనలో భాగంగా సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేసి స్పందనలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఆదోని కోర్టు నుంచి సబ్ కలెక్టర్ కార్యాల యం వరకు ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మన్సూర్ హమద్, విజయభాస్కర్ రెడ్డి, జీవన్ సింగ్, వెంకటేశులు మాట్లాడుతూ రైతులను మోసం చేసే చట్టాలను వాటి అమలును అడ్డుకుంటామని ప్రభు త్వాన్ని హెచ్చరించారు. ఈ చట్టం వల్ల రైతులకు నష్టం వాటిల్లుతుందని చెప్పారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే రద్దు చేయాలని డిమాండు చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు అనితాబాయి, సవితా రాణి, సినియర్ న్యాయవాదులు నాగేంద్రయ్య, వీరన్నాయుడు, హాజి, విరుపాక్షి రెడ్డి, సన్ని, కశ్యప్, సల్మాన్, నాగరాజు, సాయికుమార్, శబాస్, లతీఫ్, తబ్రేజ్, జనార్ధన్ నెటకంటయ్య, ప్రభాకర్ జి సి రంగన్న న్యాయవాదులు ఉన్నారు.

సిఎం జగన్‌తోనే పేదరిక నిర్మూలన : చైర్‌పర్సన్

ప్రజాశక్తి - ఆదోని

పేదరిక నిర్మూలన సీఎం జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని మున్సిపల్ ఛైర్ పర్సన్ బోయ శాంత, వైసీపీ పట్టణ అధ్యక్షుడు దేవా అన్నారు. సోమవారం ఆదోనిలోని 6, 19 వార్డుల్లో 'వై ఏపీ నీడ్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 98 శాతం సంక్షేమ పథకాలు నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గత టిడిపి పాలకులు 600 హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి వచ్చిన తరువాత మాట విస్మరించారని విమర్శించారు. ప్రజలకు నేరుగా పథకాలు అందిస్తూ అవినీతి రహిత పాలనను సీఎం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారన్నారు. 2024లో జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, సాయి ప్రసాద్ రెడ్డిను ఆదోని ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సునీత రెడ్డి, మహాలక్ష్మి, వార్డు ఇంచార్జి రామకష్టారెడ్డి, ఇన్చార్జి మొండి మల్లయ్య, మధు, వెంకటేశులు, ధర్మేష్, వీరేష్, అంజి, గంజలయ్య, చక్రి, దినేష్, చిరంజీవి, ప్రణీత్, రమేష్, నాని, రితిసింగ్ తాయన్న పాల్గొన్నారు.

దేవనకొండ: రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం విప్లవాత్మకమైన పాలన కొనసాగించిందని, మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుం దామని మండల జడ్పిటిసి కిట్టు, ఎంపీపీ భర్తలు ముంబా, జెసిఎస్ మండల కోఆర్డినేటర్ రాజారెడ్డి, రాష్ట్ర చైల్డ్ వెల్ఫేర్ డైరెక్టర్ నిజాలురెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మాచాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు సీఎం జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అంది ంచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమైందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా మాచాపురం గ్రామానికి రూ.11 కోట్ల 91 లక్షలను అందించడం జరిగిందన్నారు. వ్యవసాయం, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. సచివాలయ కన్వీనర్లు రామాంజనేయులు, రామచంద్రారెడ్డి, వైసిపి నాయకులు పెద్దయ్య, రంగన్న, వాలంటీర్లు పాల్గొన్నారు.


మాచాపురం లో పాల్గొన్న వైసిపి నాయకులు

రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- బిసివై పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్

ప్రజాశక్తి - ఆస్పరి

రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతాంగాన్ని ఆదకోవాలని భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ అన్నారు. సోమవారం కర్నూలు నుండి ఎల్లార్తికి వెళ్తు ఒడగా మార్గమధ్యలో ఆస్పరి కూర గాయల మార్కెట్‌ను ఆయన సందర్శించి రైతులు సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు సమస్యలను వివరించారు. బీసీవై జాతీయ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి,నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకులు వేదవతి రిజర్వాయర్ నిర్మానం కోసం వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి తూతో మంత్రంగా నిర్మాణం పనులు చేపట్టి మధ్యలోనే వదిలేశారని మండిపడ్డారు. ఆలూరు నియోజకవర్గంలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే రైతులకు అందుబాటులో ఉంటుందని,నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకు తుందన్నారు. రాష్ట్ర సమన్యాయ సారధులు సుగుణ,కళావతి, కవిత,జిల్లా సమన్యాయ వారధి వరుణ్ కుమార్ యాదవ్,వెంకట రాముడు, కౌలుట్ల, పకీరప్ప ప్రసాద్,రామకృష్ణ,అక్బర్, మురళి తదితరులు పాల్గొన్నారు.


టమోటా రైతులతో మాట్లాడుతున్న రామచంద్ర యాదవ్

పత్తి రైతులను ఆదుకోవాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - ఆదోని రూరల్

పత్తి పంటను పండించిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మార్కెట్ యార్డులో పత్తి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ సంవత్సరము ఎకరాకు కేవలం ఒకటి,రెండు క్వింటాల దిగుబడి రావడం జరిగిందని, పత్తి పంట ధరలు రోజురోజుకీ తగ్గిపోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ప్రతి పంట క్వింటాలకు రూ.8000 నుండి రూ.10000 వరకు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని కోరారు. ఈనెల 9వ తేదీన స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి రైతులు జిల్లా సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ సదస్సుకు రైతులం దరూ పాల్గొని జయప్రదం చేయాలని రైతులను కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం ఆదోని మండల కార్యదర్శి,అయ్యప్ప,కౌతాళం మండలం నాయకులు హనుమంతు,కోసిగి మండలం నాయకులు వీరారెడ్డి పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

వికలాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

- సామాజిక వేత్త, మల్లేల గ్రూపు అధినేత శ్రీ ఆల్ఫ్రెడ్ రాజు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు/ఎమ్మిగనూరు రూరల్

వికలాంగులు అన్ని రంగాల్లో రాణిం చాలని వక్తలు పేర్కొన్నారు. సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలోని వికలాంగుల సంక్షేమ కమ్యూనిటీ కార్యాలయం నందు సిక్రెడ్ సంస్థ సిఓ డి. రామాంజనేయులు, ఆర్థో టెక్నిక్ జి. ఆదిశేషయ్య, జిల్లా విహెచ్ పిఎస్ అధ్యక్షుడు బి.సి. నాగరాజు, తాలూకా అధ్యక్షులు కె. రామాంజనేయులు ఆధ్వర్యంలో 64వ ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. మొదట పట్టణంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సామాజికవేత్త, మల్లెల గ్రూపు అధినేత ఆల్ఫ్రెడ్ రాజు, జిల్లా టిడిపి విభిన్న ప్రతిభావంతుల విభాగం ప్రధాన కార్యదర్శి బి. ఎల్లప్ప మాట్లాడుతూ వికలాంగులు అన్ని రంగాల్లో సామాజిక సంక్షేమ అభివృద్ధి సాధించాలని ఆ దిశగా ప్రభుత్వాలు వీరికి చేయూతని అందించాలని అదేవిధంగా వికలాంగుల్లో ఎంతో ప్రతిభ దాగుందని నేడు సమాజంలో ఎన్నో ఉన్నతమైన పదవులు వికలాంగులు అలంకరిస్తున్నా రంటే వారిలో దాగి ఉన్న ప్రతిభే దీనికి కారణమని పేర్కొ న్నారు. సిక్రెడ్ సంస్థ సిఓ డి. రామాంజనే యులు, ఆర్థో టెక్నిక్ జి. ఆదిశేష య్యలు మాట్లాడుతూ వికలాంగులందరూ వారికున్న చట్టాలపై అవగాహన కల్పించుకోవాలని, రాబోయే రోజుల్లో సీక్రెడ్ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు అందిస్తామని తెలిపారు. జిల్లా విహెచ్ పిఎస్ అధ్యక్షుడు బి. సి. నాగరాజు, తాలూకా అధ్యక్షులు కె. రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు రూ. 6000 పెన్షన్‌తో పాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, సంస్థలలో 2016 - వికలాంగుల హక్కుల చట్టాన్ని, 4 శాతం రిజర్వేషన్‌ను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. అలాగే ఈ నెల 08వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఆదోని డివిజన్ నుంచి కర్నూల్ కలెక్టరేట్ వరకు చేపట్టబోయే 100 కి.మీ. వికలాంగుల హక్కుల పోరుబాట యాత్రకు తరలి రావాలని కోరారు. అనంతరం వికలాంగుల నాయకులను, అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఆర్పిఎఫ్ కన్వీనర్ విహెచ్ పిఎస్ సలహాదారులు ఈ లింగన్న గౌడ్, గోనెగండ్ల విహెచ్ పిఎస్ నాయకులు బిసి సోమన్న, నాగశేషమ్మ, ఎంపిటిసి కె విజయ్ లక్ష్మి, తాలూకా ప్రధాన కార్యదర్శి బి పెద్దయ్య, ఎమ్మిగనూరు విహెచ్ పిఎస్ మండల అధ్యక్షులు బి శ్రీనివాసులు, టౌన్ అధ్యక్షుడు బి రఘువీరా, తదితరులు పాల్గొన్నారు.



వికలాంగులను సన్మానిస్తున్న ఆల్ఫ్రెడ్ రాజు

రానున్నది టిడిపి ప్రభుత్వమే

- మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని రూరల్

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఆదోని మండలంలోని జి హోసళ్లిలో బాబు ష్యూరిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్‌కి గ్యారెంటీ బాబు ష్యూరిటీ కరపత్రాలను, బాండ్‌లను అందించి ప్రచారం చేశారు. రంగన్న, రామస్వామి, గ్రామ నాయకులు ప్రహ్లాద రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, పాలాక్షి రెడ్డి, రాగప్ప, గంగన్న, మహాదేవ్, పాండురంగ, రాఘవేంద్ర, బాష, కడి తోట రాజశేఖర్ గౌడ్, రమేష్, పాండవుగలు అయ్యన్న, అనువాల్ పరిసప్ప, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.


మేనిఫెస్టోని వివరించిన మీనాక్షి నాయుడు

మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : బివి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మైనార్టీల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గంలోని టిడిపి మైనారిటీ నాయకులు, కార్యకర్తలతో ఈనెల 9న నిర్వహించే సమావేశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ స్థాయి మైనారిటీ నాయకులు, కార్యకర్తల సమావేశానికి సంభందించిన విధివిధానాలను చర్చించి మైనారిటీ మీటింగ్ కరపత్రాలను విడుదల చేశారు. త్వరలో జరుగబోవు మైనారిటీల సమావేశానికి ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని మైనారిటీలందరు పెద్ద ఎత్తున హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మైనారిటీ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు తురేగల్ నజీర్ అహ్మద్, కలిముల్లా, మహబూబ్ బాషా, కాసిం వలి తదితరులు పాల్గొన్నారు.


మైనారిటీల సంక్షేమ కరపత్రాలను అందిస్తున్న దృశ్యం


బంగారు గాజులు విరాళం అందజేస్తున్న భక్తులు

ఈరన్న స్వామికి బంగారు గాజులు విరాళం

ప్రజాశక్తి - కౌతాళం

శ్రీ నరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి భక్తుడు బంగారు గాజులు విరాళంగా అందజేశారని దేవాలయ సీనియర్ అసిస్టెంట్ కిరణ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూల్ పట్టణానికి చెందిన సి.చక్రపాణి అనే భక్తుడు దేవస్థానము నకు 4బంగారు గాజులు విరాళంగా అందజేశార న్నారు. దాతల సభ్యులకు దేవస్థానం తరుపున సన్మానించి తీర్థ ప్రసాదం అందజేశామన్నారు.

పెద్దహరివాణంలో అరుదైన ఆచారం

- రావి,వేప చెట్లకు పెళ్లి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలం పరిధిలో పెద్దహరివాణం గ్రామంలో వింత ఆచారం చోటు చేసుకుంది. స్థానిక శ్రీగర్జిలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణంలో దేవాలయ కమిటీ సభ్యులు శుభం కలగాలని వేప, రావి చెట్లకు భక్తి శ్రద్ధలతో కుటుంబ సభ్యులతో కలిసి వివాహం జరిపించారు. వేప-రావి చెట్ల బంధానికి పెళ్లి చేస్తే కుజ దోషం,కాల సర్ప దోషం,నష్ట దోషాలు తొలగిపోతాయని, సంతానం కలుగుతుందని నమ్ముతున్నారు. సాధారణ పెళ్లి మాదిరిగానే పెళ్లి అనంతరం సంఘ సభ్యులు అన్నదానం చేశారు. రావి,వేప చెట్లకు పెళ్లి కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.


రాగి, వేపచెట్టుకు పెళ్లి చేసిన దృశ్యం

పెద్దహోతూరులో సిసి రోడ్లు వేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆలూరు

మండలంలోని పెద్దహోతూరు గ్రామంలోని 6వ వార్డులో సిసి రోడ్లు వేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నాడు తహశీల్దారు కార్యాలయం ముందు వార్డు ప్రజలతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శాకీర్, పెద్దహోతూరు గ్రామ 6వ వార్డు మెంబరు మైన మాట్లాడుతూ 6వ వార్డులో వాల్మీకులు,దూదేకులు, ముస్లింలు, నాయి బ్రాహ్మణులు దాదాపు 350 మందికి పైగా జనాభా కలిగి వార్డులో ఏళ్ళ నుండి సిసి రోడ్లు,డ్రైనేజి లేక ఇళ్ల ముందర మురుగు నీరు,వర్షపు నీరు నిల్వ ఉండటంతో దుర్వాసనతో అనారోగ్య పాలవుతున్నారని, సచివాలయం మండల అధికారులకు వార్డు ప్రజలతో కలిసి అనేకసార్లు వినతిపత్రాలు అందజేసిన పరిష్కరించకపో వడానికి గ్రామ వార్డు ప్రజల పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థమౌతుం దన్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్య పైన స్పందించి 6వ వార్డులో సిసి రోడ్లు వేయాలని లేనియెడల వార్డు ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలిపారు. అనంతరం మండల ఎంపీడీఓ అల్లబకాష్,ఈఓపిఆర్డి ప్రకాష్ నాయుడు, సచివాలయం కార్యదర్శి రమేష్‌కు వినతిపత్రం అందజే శారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తాలూకా నాయకులు కేపి.నారాయణ స్వామి, కృష్ణ,గోవర్ధన్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం,వార్డు సభ్యులు, గ్రామస్థులు

జర్నలిస్టు యూనియన్‌కు భవనం కేటాయించాలి

ప్రజాశక్తి-ఆలూరు

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్‌కు భవనం కేటాయించాలని సోమవారం స్పందనలో ఎపిడబ్ల్యూజెఎఫ్ యూని యన్ అధ్యక్ష, కార్యదర్శి రామ్ మోహన్ రాజు,క్రిష్ణ ఆధ్వర్యంలో ఎంపిడిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమావేశం ఏర్పాటు చేసుకొనుటకు మండల పరిషత్ నూతన సముదాయ భవనంలో ఒక భవనం కేటాయించాలని తెలిపారు. ఎంపిడిఓ అల్లా బకాష్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. యూనియన్ ఉపాధ్యక్షుడు జగదీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుపాను పట్ల అప్రమత్తం : ఎఒ

ప్రజాశక్తి - పెద్దకడబూరు

మండలంలోని ఆయా గ్రామాలలో వర్షపాతం నమోదు ఎక్కువ ఉన్నందువలన పంటలకు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి యం. వరప్రసాద్ సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాయలసీమలోనూ వర్షాలుపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ద్వారా హెచ్చరికలు ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు.

కోసిగిలో క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి - కోసిగి

కిస్మస్ సందర్భంగా గ్లోబల్ ఇండియా ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని ఆర్గనైజర్లు జగ్గలి రాజు, సంజిపోగు ఈరేష్‌లు అన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆర్గనైజర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కోసిగిలో కిస్మిస్ సందర్భంగా టెన్నిస్ బాల్ క్రీడా పోటీలు ఆనవాయితీగా నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ సంవత్సరం గ్లోబల్ ఇండియా ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించాలని మా ఏరియా పెద్దల సహకారంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈనెల 7వ తేదీలోపు తమ జట్ల పేర్లు నమోదు చేసుకోవాలని, మరింత సమాచారం కోసం 6302980692, 9902361060 సంప్రదించాలన్నారు.


మాట్లాడుతున్న గ్లోబల్ ఇండియా క్రికెట్ జట్టు సభ్యులు

'విద్యార్థుల ఫీజులు రద్దు చేయాలి'

ప్రజాశక్తి-ఆలూరు

కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని సోమవారం పిడిఎస్‌యు తాలూకా కార్యదర్శి మునిస్వామి అన్నారు. సోమవారం స్పందనలో తహసిల్దార్ రామాంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజుల రద్దు చేసి, కరువు స్కాలర్‌షిప్ ప్రతి విద్యార్థికి రూ 10 వేలు ఇవ్వాలనీ ఆయన డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా సీజనల్ హాస్టల్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఉపాధ్యక్షులు మధు, నరసింహులు, సర్వేష్, అంబన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : పిడిఎస్ఒ

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలో పేరు లేకుండా నడుపుతున్న నర్సింగ్ ఒకేషనల్ నేషనల్ కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్ఓ డివిజన్ కార్యదర్శి శివ డిమాండ్ చేశారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివా మాట్లాడుతూ ఆదోనిలో నర్సింగ్ ఒకేషనల్ నేషనల్ కాలే జీలో ఫీజుల దందాకు అడ్డు లేకుండా పోతుందన్నారు. జీఎన్ఎం, ఏఎన్ఎం కోర్సు చదవాలంటే రూ.60 వేలు ఫీజ్ చెల్లించినా విద్యార్థులకు సరైన సదుపాయాలు లేవన్నారు. ప్రాక్టికల్స్ చేయాలంటే కర్నూల్‌కు పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా విద్యాధికారులు తక్షణమే ఒకేషనల్ నర్సింగ్ నేషనల్ కళాశాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆది, సాయి, రాజు పాల్గొన్నారు.

ఘనంగా ఘంటసాల జయంతి

ప్రజాశక్తి - ఆదోని

గాన గంధర్వుడు, పద్మశ్రీ ఘంటసాల 101వ జయంతి సందర్భంగా సోమవారం నాడు ఘంటసాల సప్త స్వరాల కళా సమితి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, అధ్యక్షులు నీలకంఠప్ప, ప్రధాన కార్యదర్శి బసవ రాజ్ స్వామి, ఉపాధ్యక్షులు సాకరే మల్లేశ్వరరావు మాట్లాడుతూ శాస్త్రీయ సంగీత పాటలు, భగవద్గీత స్తోత్రాలు అందరి మనసులో నాటుకుపోయా యన్నారు. ప్రపంచ దేశాలలో తన గాత్ర సహాధ అందించి దేశానికి గౌరవం పెంచారని కొనియా డారు. ఈ కార్యక్రమంలో గురుదేవ్ స్వామి, గుడేకల్ కుమార్ స్వామి, రామన్న, యాదవ్, మద్దిలేటి, నాగేష్, హనుమంతు, ఈరన్న పాల్గొన్నారు.


ఘంటసాల చిత్రపటానికి పూలమాలతో నివాళు లర్పించిన నాయకులు

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL. ARB. CLAIM PETITION No. 14/2022.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer ... Disputant

And

M.NAGENDRA BABU & Others
1. M.Nagendra Babu, S/o. M.Venkata swami. Hindu aged about 41 years. Watchmen In Social Welfare Office. H.No: 2/124, Ulindhakonda, N.T.R.Nagar, Kalluru(m), kurnool (Dt).
2. N.Sreenivasulu, S/o. N.Nagalakshmaiah, Hindu aged about 48 years. Jr Asst In (Typist) In Social Welfare Office At Kurnool. H.No: 78-10-D-Krishna Nagar, Kurnool (Dt).
3. R.Shiva Kumar, S/o. R.Umamaheshwara rao. Hindu aged about 37 Asst Account Officer in S.W.O.Kurnool . H.No.94/43/101, Lalbahadur Shasri Nagar, Near Muncif Court Kurnool (Dt).
4. B.Hari Krishna S/o B.Sreenivasulu, Hindu aged about 35 years. Jr Asst Typist In S.W.F Atmakur, Kurnool. H.No: 49/50-A-328, Sreerama nagar, Near Shivalayam, Kurnool(D.t).
5. M.Mahesh Kumar, S/o. M. Jayarama Murthy, Hindu aged about 39 years.Jr Asst N.G.P.F.C.S (S.W) Adoni. H.No:78/183, krishna nagar, sarvepalli school, back side Kurnool (Dt).
... OPPONENTS

NOTICE TO OPPONENTS No. 1 TO 5

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **13-12-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

E.P.No.11/2023 in O.S. No.575/2008

ఎన్. శ్రీనివాసరావు వగైరా. ...**D.Hrs**

ఎదురి

వి.చంద్రమౌళీశ్వర పోతివారసులు
ఏ.రాముడు వగైరా ...**J.Drs**

J.Dr No.4,6,7 లకు ఆర్డర్ 21 రూలు 16 సి.పి.సి ప్రకారం నోటీసులు

4) ఎరికల రాముడు తండ్రి వెంకటన్న
6) ఎరికల చిన్న వెంకటస్వామి తండ్రి వెంకటన్న ఇద్దరు పసుపుల గ్రామము, కర్నూలు, మండలము కర్నూలు జిల్లా.
7) గాజుల శివయ్య తండ్రి వెంకటస్వామి వ్యాపారం ఇంటి నెంబర్ 1-62 గార్గేయపురం గ్రామము, కర్నూలు మండలం, కర్నూలు జిల్లా.

పై నెంబర్ దావాలో వాది 28/07/2009 వ తేదీన పొందిన డిక్రీని అమలు జరుపుతూ డిక్రీని ట్రాన్స్‌ఫర్ కోరి పై అమలు అర్జీ దాఖలు చేసినారు. ఇందులో **J.Dr** నెంబర్ 4,6,7 అయిన మీకు ఆక్షేపణ ఉన్న 26/12/2023వ తేదీ పగలు 10:30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపగలరు. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు

ఏ. రామ సుబ్బారెడ్డి,
ఏ. ప్రభాకర్ రెడ్డి,
డి.హెచ్.ఆర్ పరం అడ్వకేట్లు,
కర్నూలు.

మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

E.A. No. 31/2023, E.P. No. 11/2023 in O.S. No. 575/2008

ఎన్. శ్రీనివాసరావు వగైరా D.Hrs ... /అర్జీదారులు

(ఎదురి)

పి. చంద్రమౌళీశ్వర్ పోతివారసులు
ఎ. రాముడు వగైరా J.Drs ... /రెస్పాండెంట్లు


4.6.7 రెస్పాండెంట్లకు U/S 47 మరియు 151 C.P.C ప్రకారం నోటీసులు

4) ఎరికల రాముడు, తండ్రి వెంకటన్న
6) ఎరికల చిన్నవెంకటస్వామి, తండ్రి వెంకటన్న, ఇద్దరు పసుపుల గ్రామము, కర్నూలు మండలం & జిల్లా.
7) గాజుల శివయ్య, తండ్రి వెంకటస్వామి, వ్యాపారం, ఇంటి నెం. 1-62, గార్గేయపురం గ్రామము, కర్నూలు మండలం, కర్నూలు జిల్లా.

Where the petitioner filed the above E.P. for Transfer of Decree and to recognice the petitioners as the assignees of decree in O.S. No. 575/2008 and consequently allow them to excute the said decree on their own. The above Respondents 4,6,7 are here by directed to appear the before court on or **26-12-2023 at 10:30 am** and to file your objections if any. Otherwise you will deamed set exparte.

By order of the Court.

A. Rama Subba Reddy,
A. Prabhakara Reddy,
Advocate for D.Hrs/Petitioners





భక్తులతో కిటకిటలాడుతున్న శ్రీశైలం ప్రధాన వీధులు

తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

- రెవెన్యూ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు : జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మిచౌంగ్ తుఫాన్ పట్ల సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ఆదేశించారు. సోమవారం ఆయన చాంబర్లో తుఫాన్ ప్రభావిత పరిస్థితుల అప్రమత్తతపై అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాను ప్రభావిత కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా రుద్రవరం, ఆళ్లగడ్డ తదితర ప్రభావిత మండలాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని, సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వ్యవసాయ శాఖ, అనుబంధ రంగాలు, విద్యుత్, రవాణా, ఆర్డబ్ల్యూఎస్, ఆర్అండ్‌బి, ఇరిగేషన్, అగ్నిమాపక శాఖ, డిఎంహెచ్వో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పంటలను తుఫాన్ పరిస్థితుల నుండి కాపాడుకునేందుకు అవసరమైన చర్యలను ఆర్‌బికెల ద్వారా రైతులకు సమాచారం అందించాలని వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలోని జలాశయాలు, చెరువులలోని నీటి సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రజలను అప్రమత్తం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. రక్షిత మంచినీరు, నిత్యవసర సరుకుల పంపిణీ, వైద్య శిబిరాల ఏర్పాటుపై సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌డిఒలు, తహశీల్దార్లు ఎప్పటికప్పుడు వర్షపాతం నమోదు వివరాలను తెలుసుకుంటూ సంబంధిత ప్రభావిత మండలాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆర్‌డిఒ కార్యాలయంలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసుకొని ఎల్లవేళలా 24/7 సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో రెవెన్యూ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నంద్యాల కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08514-294898, ఆర్డీవో 08514-221550, ఆత్మకూరు ఆర్డీవో 7815959529, డోన్ ఆర్డీవో 7815959535 నంబర్లలను సంప్రదించాలన్నారు. జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ శిధిలావస్థలో ఉన్న భవనాలు, పాత మిద్దెల్లో నివాసం ఉండకుండా సురక్షిత ప్రాంతాల్లో వుండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మండల అధికారులు, సచివాలయ సిబ్బంది స్థానిక కేంద్రంలో నివాసం ఉండి ఎప్పటికప్పుడు తుఫాన్ ప్రమాదంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



తుఫాన్ అప్రమత్త పై అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

నంద్యాలలో చిరుజల్లుల వర్షం

మిచౌంగ్ తుఫాను నంద్యాలకు తాకింది. సోమవారం 5:30 గంటల నుండి సాయంత్రం చిరుజల్లుల వర్షం ప్రారంభమయింది. వాతావరణ శాఖ చెప్పినట్లే జిల్లాలో రేపు 6వ తేదీ వరకు భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. ఈ తుఫాన్ వలన వాగులు, వంకలు పొంగిపోర్లే అవకాశాలు ఉన్నాయని, పూరి గుడిసెలు, మట్టిమిద్దెలు, దిగువ ప్రాంతాలలో నివసించే ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రాణ నష్టం, పంటలు నష్టపోకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోలు రూము నంబరు 08514-294898కు తెలియజేయాలని సూచించారు.

శ్రీశైలంలో పోటెత్తిన భక్తజనం

- లక్ష దీపోత్సవం, పుష్కరిణీ హారతి నిలుపుదల

ప్రజాశక్తి - శ్రీశైలం

కార్తీక మాసం సందర్భంగా మూడవ సోమవారం శ్రీశైల క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. భక్తజనంతో శ్రీశైలం ప్రధాన వీధులన్నీ కిటకిటలాడాయి. కార్తీక మాసంలో శనివారం, ఆదివారం, సోమవారాలలో భక్తులు అత్యధిక సంఖ్యలో తరలిరావడంతో క్షేత్రం మహాశివరాత్రిని తలపించింది. చలి తీవ్రత పెరిగినప్పటికీ భక్తులు లెక్కచేయకుండా తెల్లవారుజామున నాలుగు గంటల నుండి పాతాళ గంగలో స్నానాలు ఆచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు క్యూలైన్లో వేచి ఉన్నారు. స్పర్శ దర్శనం, ఆర్జిత సేవలు, అభిషేకాలు నిలిపివేయడం వలన భక్తులు శీఘ్ర, అతిశీఘ్ర, ఉచిత క్యూలైన్లలో వేచి ఉండి స్వామి అమ్మవార్లను అలంకార దర్శనం చేసుకుంటున్నారు. దర్శనం సమయం మూడు నుంచి నాలుగు గంటలు పడుతుందని భక్తులు తెలిపారు. క్యూ కాంప్లెక్స్‌లో వేచి ఉన్న భక్తులకు ఉచితంగా మంచినీరు, అల్పాహారం, బిస్కెట్లు అందజేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పరిపాలన భవనంలో పని చేసే సిబ్బందికి ప్రత్యేక డ్యూటీలు కేటాయించారు. భక్తులకు లడ్డు ప్రసాదాలు ఇచ్చేందుకు అదనంగా కౌంటర్లను ఏర్పాటు చేశారు. క్షేత్ర పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి కెమెరాల ద్వారా కంట్రోల్ రూమ్‌లో పర్యవేక్షిస్తున్నారు. ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవస్థానం ఇఒ పెద్దిరాజు నిరంతరం క్షేత్ర పరిధిలో పర్య వేక్షిస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు తెల్లవారుజామున మూడు గంటలకి ఆలయ ద్వారాలు తెరిచి మహా మంగళ హారతి అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో, గంగాధర మండపం వద్ద కార్తీక దీపాలను భక్తులు వెలిగించారు.

లక్ష దీపోత్సవం, పుష్కరిణీ హారతి నిలుపుదల : కార్తీక మాసంలో మూడవ సోమవారం సాయంత్రం జరగాల్సిన లక్ష దీపోత్సవం, పుష్కరిణీ హారతి వర్షం కారణంగా నిలుపుదల చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

శ్రీశైలంలో ప్రముఖులు : శ్రీశైలంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. దర్శించుకున్న ప్రముఖులలో రాష్ట్ర అనిమల్ హస్బెండరి డైరీ డెవలప్‌మెంట్, ఫిషరీస్ శాఖ మంత్రి అప్పలరాజు, ఎస్టీ కమిషన్ చైర్మన్ డివిజి శంకర్ రావు తదితరులు ఉన్నారు. వీరు విడివిడిగా ఆలయ రాజ గోపురం వద్దకు చేరుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వేద ఆశీర్వచన మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం పలికారు. శేష వస్త్రాలను, ప్రసాదాలను, జ్ఞాపికను దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు అందజేశారు.

8 నుండి నిరవధిక సమ్మె

- అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు
- సచివాలయాల అధికారులకు సమ్మె నోటీసులు

ప్రజాశక్తి - ఆత్మకూరు

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 8వ తేదీ నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి మంజుల, సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్‌లు తెలిపారు. సోమవారం పట్టణంలోని సచివాలయాల అధికారులకు అంగన్వాడీల సమస్యలపై వినతి పత్రం, సమ్మె నోటీసులను వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులకు, బాలింతలకు, 6 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు అనేక సేవలందిస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించడం లేదన్నారు. నిరంతరం నిత్యవసర సరుకుల ధరలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్, ఆర్టీసీ, రైల్వే ధరలు పెరుగుతున్నా వేతనాలు మాత్రం పెరగడం లేదన్నారు. ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉందన్నారు. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణ బిల్లులన్నీ సకాలంలో చెల్లించక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. తెలంగాణా కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామీ నెరవేర్చ లేదన్నారు. 2022లోనే సుప్రీంకోర్టు అంగన్వాడీలకి గ్రాట్యూటీ **మిగతా 6వ పేజీలో..**



సమ్మె నోటీసులు అందజేస్తున్న అంగన్వాడీ యూనియన్ నాయకురాలు

గంగరేగు వాగు చెరువు

నీటి అక్రమ వాడకాన్ని అరికట్టాలి

- ఎపి రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు డిమాండ్
- స్పందనలో ఇఇ రఘు రామిరెడ్డికి వినతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కొత్తపల్లి మండలం సింగరాజు పల్లి గ్రామంలో గంగరేగు వాగుపై నిర్మించిన చెరువులో డెడ్ స్టోరేజ్‌లో ఉన్న నీళ్లను కొంతమంది అక్రమంగా ఆయిల్ ఇంజన్లు వేసుకొని తరలించుకు పోతున్నారని, వారిపై చర్యలు తీసుకొని చెరువును కాపాడాలని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.రమేష్ కుమార్, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావులు డిమాండ్ చేశారు. సోమవారం కొత్తపల్లి మండలం సింగరాజుపల్లి గ్రామం గంగ రేగు వాగు చెరువు ఆయకట్టు రైతులతో కలిసి వారు కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ ఇఇ రఘురామి రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరాజుపల్లి గ్రామంలో చెరువు నిర్మాణం పూర్తయి 15 సంవత్సరాలు అవుతున్నా ఇరిగేషన్ అధికారులు నేటికీ స్వాధీనం చేసుకోలేదన్నారు. కొంతమంది రైతులు గత 15 సంవత్సరాలుగా అక్రమంగా చెరువులో ఇంజన్లు వేసి శ్రీశైలం నీటిమునక భూములకు, పక్క గ్రామాల మెట్ట భూములకు నీటిని తరలించుకుపోతున్నారని చెప్పారు. ఈ సంవత్సరం సింగరాజు పల్లి గ్రామంలోని కొంతమంది రైతులు కమిటీగా ఏర్పడి చెరువు నీళ్లను ఎవరూ ఇంజన్ల ద్వారా వాడకూడదని, కేవలం తూముల ద్వారా వచ్చే నీళ్లనే పంటలకు వాడుకోవాలని తీర్మానించి గ్రామంలో దండోరా వేయించారని తెలిపారు. ప్రస్తుతం చెరువులో నీళు తూములకు అందడం లేదని, ఈ డెడ్ స్టోరేజ్ నీళ్లను కొంతమంది దౌర్జన్యంగా ఇంజన్లు వేసి గత నాలుగు రోజుల నుండి తరలించుకుపోతున్నారని ఈఈకి తెలిపారు. ఈ విషయాన్ని రైతులు స్థానిక తహసీల్దార్, మైనర్ ఇరిగేషన్ ఏఈ, డిఈలకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఇంజన్లు వేసిన వారికి అండగా ఉంటూ అక్రమంగా నీళ్లను వాడుకోవడానికి అవకాశం కల్పించారని చెప్పారు. నీళ్లను పూర్తిగా తోడేస్తే భూగర్భ జలాలు అడుగంటి వచ్చే వేసవిలో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. పశువులు తాగడానికి నీళ్ల కూడా దొరకని పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు. అడవి జంతువులు నీళ్ల లేకపోతే గ్రామాల్లోకి వచ్చే పరిస్థితి వస్తుందని, బావుల్లో, బోర్లలో నీళ్ల లేక ఎండిపోతాయని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ఇంజన్లు వేయకుండా చర్యలు తీసుకొని చెరువును కాపాడాలని ఈఈకి విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఈఈ రఘురామిరెడ్డి రైతులతో మాట్లాడుతూ ఉదయమే ఏఈని పంపించి చెరువుపైన ఉన్న ఇంజన్‌లను తొలగించామని, ఎవరైనా అక్రమంగా ఇంజన్‌లు, పైపులు వేసి నీటిని తీసుకెళ్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు, వ్యకాసం నాయకులు ఎస్.సంజీవ రాయుడు, ఎం.స్వాములు, గంగరేగు వాగు చెరువు ఆయకట్టు రైతుల కమిటీ సభ్యులు శ్రీనివాసులు, జె.శ్రీనివాసులు, జె.నాగరత్నం, జె.ఉషేనయ్య, సోమేశ్, కురుమూర్తి, పి.ఏసన్న, ఎన్.దాసు, ఆయకట్టు రైతులు బి.రమణ, ఎం.ఏసు కుమార్, టి.బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఇఇ రఘురామిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.రమేష్ కుమార్ తదితరులు



మృతి చెందిన పునుగు పిల్లి

రోడ్డు ప్రమాదంలో పునుగు పిల్లి మృతి

ప్రజాశక్తి - మహానంది

అంతరించిపోతున్న అరుదైన అడవి జంతువుల్లో ఒకటైన పునుగు పిల్లి రోడ్డు ప్రమాదంలో మరణించిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. నంద్యాల-గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల అడవి ప్రాంతంలోని పచ్చర్ల సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో పునుగుపిల్లి మృతి చెందింది. విషయం తెలిసిన చలమ ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ ఈశ్వరయ్య, డిఆర్ఓ రాజు, గార్డు రామారావు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి, పునుగు పిల్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. చలమ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ ఈ రహదారిలో నిత్యం వన్యప్రాణులు తిరుగుతుంటాయని, వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని తెలిపారు.

కరాటే పోటీల్లో 'బాల అకాడమీ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - నంద్యాల

కర్నూలు పట్టణంలోని దేవి ఫంక్షన్ హాలులో ఆదివారం జరిగిన మేయర్ కప్ దక్షిణ రాష్ట్ర కరాటే పోటీలలో బాల అకాడమీ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించారు. 9 కేటగిరీల విభాగాలలో బంగారు-13, సిల్వర్-9, కాంస్య-14 పతకాలను సాధించి టీమ్ ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకొన్నట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎంజివి. రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత తెలియజేశారు. ఈ విజయాలకు కృషి చేసిన కరాటే శిక్షకులు ఎల్.మహేష్ యాదవ్, టి.రామకృష్ణలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సురేష్ లు పాల్గొన్నారు.




విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపల్ మాధవిలత

ఘనంగా ఘంటసాల జయంతి వేడుకలు

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని మాజీ సర్పంచి బిసి రాజారెడ్డి ఆధ్వర్యంలో తన కార్యాలయంలో ప్రముఖ గాయకుడు ఘంటసాల 101వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచి బిసి రాజారెడ్డి మాట్లాడుతూ సంగీత సాహిత్య ప్రియుల్లో నేటికీ చెరగని ముద్ర వేసుకున్న ఘంటసాల ఆలపించిన ఆణిముత్యాలను, మధుర గీతాలను గుర్తు చేశారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో నిరుపేద కుటుంబంలో ఘంటసాల వెంకటేశ్వరరావు జన్మించారని, కటిక పేదరికం అనుభవిస్తూ తన పాటలతో జీవనం గడిపే వారన్నారు. అన్నమయ్య తర్వాత ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఎదుట కూర్చుని పాటలు పాడిన ఘన కీర్తి ఘంటసాలకే దక్కుతుందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఘంటసాల జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహించాలన్నారు. నేటి యువ గాయనీ గాయకులు ఘంటసాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత నంద్యాల జిల్లా అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, పట్టణ ఉపసర్పంచి బురానుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాయలసీమ సలాం, నాయకులు అల్తాఫ్ హుస్సేన్, హర్షద్, టిఎన్ఆర్ రెడ్డి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఘంటసాల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచి బీసీ రాజారెడ్డి



అర్జీదారులకు అన్నం వడ్డిస్తున్న డిఎంహెచ్ఒ

స్పందన అర్జీదారులకు అన్నదానం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల కలెక్టరేట్‌లో సోమవారం స్పందన కార్యక్రమంలో అర్జీలు ఇచ్చేందుకు వచ్చిన ప్రజలకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యమ్రకం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అర్జీదారులకు భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ డిఎఫ్ఒ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రిలో చైన్ స్నాచింగ్

ప్రజాశక్తి - చాగలమర్రి : చాగలమర్రి పట్టణంలోని శ్రీనివాసనగర్ కాలనీకి చెందిన వెంకట సుబ్బయ్య, లక్ష్మీదేవి దంపతులు భీమలింగేశ్వరస్వామి ఆలయానికి వెలుతుండగా సమీప కాలనీలో గుర్తు తెలియని దుండగుడు ఆమె మెడలోని గొలుసును లాక్కెళ్ళిన సంఘటన సోమవారం తెల్లవారుఝామున చోటుచేసుకొంది. ఎస్ఐ రమణయ్య తెలిపిన వివరాల మేరకు.. శ్రీనివాసనగర్ కాలనీకి చెందిన వెంకట సుబ్బయ్య దంపతులు కాలినడకన ఆలయానికి బయలు దేరినారు.పాత ఎస్సీ కాలనీ సమీపానికి చేరుకోగానే దుండగుడు లక్ష్మీదేవి మెడలోని గొలుసును లాక్కోవడంతో మూడు ముక్కలుగా విరిగి పడి ఒక భాగం దుండగుడి చేతిలో పడింది. దుండగుడు అక్కడి నుంచి ద్విచక్ర వాహనంలో పారిపోయాడు. దాదాపు 2 తులాల బంగారు గొలుసు చోరీకి గురైందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామని ఎస్ఐ తెలిపారు.

6 నుండి ఎద్దులు, గాడిదల పోటీలు

ప్రజాశక్తి - సంజామల

మండలంలోని ఆల్వకొండ క్రాస్ రోడ్డు వద్ద కాశిరెడ్డి నాయన ఆశ్రమం వద్ద 28వ ఆరాధన మహోత్సవం సందర్భంగా ఈ నెల 6 నుండి ఎద్దులు, గాడిదల పోటీలు నిర్వహిస్తున్నట్లు పోచా వెంకటరామిరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ న్యూ కేటగిరి ఎద్దుల పోటీలలో మొదటి బహుమతి రూ.60 వేలు, రెండవ బహుమతి రూ.50 వేలు, మూడవ బహుమతి రూ.40 వేలు, నాలుగో బహుమతి రూ.30 వేలు, ఐదవ బహుమతి రూ.25 వేలు, ఆరో బహుమతి రూ. 15 వేలు, ఏడవ బహుమతి రూ. 10 వేలు, రూ. 8 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు పోటీలలో పాల్గొనే వారు 8328389770, 7893247529 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

చాబోలు వాసులకు పునరావాసం కల్పించాలి

- స్పందనలో అధికారులకు సిపిఎం వినతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

చాబోలు గ్రామస్తులకు జూపాడుబంగ్లా మండల కేంద్రంలో ఇండ్లు నిర్మించి పునరావాసం కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరావులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్లో జరిగిన స్పందన కార్యక్రమంలో వారు అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూపాడుబంగ్లా మండలం పోతిరెడ్డిపాడు పంచాయతీ చాబోలు గ్రామ ప్రజలు శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా భూములు, ఇళ్ళు సర్వం కోల్పోయారన్నారు. అరకొర నష్టపరిహారం కూడా అనేక మందికి అందలేదన్నారు. జీవో 98 ప్రకారం ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇవ్వలేదని గుర్తు చేశారు. నేడు పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు విస్తరణ పనులు జరుగుతున్న మూలంగా నీటి మునక భూములను సాగు చేసుకుని గ్రామస్థులు జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఆ భూముల్లో కూడా మట్టి వదులుతున్నారని, సాగు చేసుకోవడానికి భూమి లేకుండా కోల్పోవడం వల్ల వారికి జీవనోపాధి కోల్పోతున్నారని చెప్పారు. ప్రాజెక్టు పనుల కోసం బ్లాస్టింగ్ చేపట్టడం వల్ల ఇండ్లు బీటలు వారుతున్నాయని చెప్పారు. చాబోలు గ్రామం ప్రాజెక్టుకు అతి సమీపంలో ఉన్నందున మునిగిపోయే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికైనా చాబోలు గ్రామాన్ని బంగ్లా మండల కేంద్రంలో పునరావాసం కల్పించి ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్క గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఎన్ఎస్‌సి ఫారంలో కుటుంబానికి రెండు ఎకరాలు భూమి ఇవ్వాలని, మెగా కంపెనీలో గ్రామస్తులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, మత్స్య కార్మికులకు వేటకు అనుమతించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.



వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నాయకులు

వనభోజనాలు ఐక్యతకు నిలయాలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

సామూహిక వన భోజనాలు ఐక్యతకు నిలయాలని యారో కన్స్ట్రక్షన్ అధినేత, ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి విజయ్ కుమార్, ఉమ్మడి జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడులు అన్నారు. కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా ప్రముఖపుణ్యక్షేత్రమైన అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో కార్తీక వనభోజనం ఉత్సవం నిర్వహించారు. దేవస్థానంలో ఆలయ పూజారులు వారికి పూలమాలతో సత్కరించారు. అలాగే దొర్నిపాడు గ్రామంలో బలిజ కాపు వర్గీయులు ఏర్పాటు చేసిన వనభోజన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపు బలిజల అభివృద్ధి జరగాలంటే బీసీ రిజర్వేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిద్ధి సత్యం, సుబ్బరాయుడు నాయన గారి శ్రీనివాసులు, నీలి రామారావు, సిద్ధి నారాయణ, శ్రీపతి మునేయ్య, చింతల సోమశేఖర్, తోట సంజీవ రాయుడు పాల్గొన్నారు.



వనభోజనాలలో పాల్గొన్న అనంతరం నాయకులతో మాట్లాడుతున్న శెట్టివిజయ్ కుమార్



విజయకేతనం చూపుతున్న బసిరెడ్డి కళాశాల విద్యార్థులు

డిగ్రీ ఫలితాల్లో సత్తా చాటిన 'బసిరెడ్డి' విద్యార్థులు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

రాయలసీమ యూనివర్సిటీ శనివారం విడుదల చేసిన 2, 4వ సెమిస్టర్ డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో పట్టణానికి చెందిన బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు సత్తా చాటారని కళాశాల ప్రిన్సిపల్ జాన్ ఎలీషా బాబు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ 4వ సెమిస్టర్ బిజెడ్‌సిలో కెరాజేశ్వరి 9.64 (యూనివర్సిటీ ర్యాంక్), సిఎస్‌లో షేక్ కరీమ 9.54, మైక్రో బయాలజీలో శుధృతి 9.5, బిఎస్‌సి (సిఎస్)లో టి.లావణ్య 9.39, స్టాట్స్‌లో కౌసల్య 8.33, బీకాంలో ఎం.శిరీష 8.48, బిఎ (హెచ్‌ఈపి) కే విష్ణు నారాయణ 7.77, కంప్యూటర్స్‌లో పి.ప్రియాంక 8.03, 2వ సెమిస్టర్ ఫలితాలలో బిజెడ్‌సి (సిఎస్)లో షేక్ అయేషా 9.02, సిఎస్‌లో ఎం.నవీన 8.69, మైక్రో బయాలజీలో బి.అలివేణి 8.34, బీఎస్సీ (సిఎస్)లో షేక్ సానియా 8.95, స్టాట్స్‌లో షేక్ సాలెహా 8.75, బీకాం ఎస్ రేఖ 8.42 మార్కులను సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సత్యనారాయణ, డైరెక్టర్లు సరళ దేవి, రమేష్ రెడ్డిలు ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వాటర్ గ్రిడ్ పనులను పరిశీలించిన మంత్రి తనయుడు

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచెర్ల మండలంలోని బుగ్గానిపల్లి తండా గ్రామ సమీపంలో జరుగుతున్న వాటర్ గ్రిడ్ నిర్మాణ పనులను రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి తనయుడు అర్జున్ రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులతో దీర్ఘకాలంగా ఉపయోగపడాల్సిన పనులు కావున నాణ్యమైన రీతిలో వర్క్ జరిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బుగ్గన మనుమోహన్ రెడ్డి, మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, చింతల నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

50 మంది టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - బనగానపల్లె : బనగానపల్లె ఆటో ట్రాలీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ చెందిన 50 మంది టిడిపిలో సోమవారం చేరారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆటో ట్రాలీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ చెందిన 50 మంది మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి, టిడిపి నాయకులు బిసి రామనాథ్ రెడ్డి ల సమక్షంలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.



మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న ట్రాలీ ఆటో డ్రైవర్లు

సాయుధ దళాల అభివృద్ధికి విరాళాలు ఇవ్వాలి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

దేశంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 7న సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని జరుపుకుంటామని, సాయుధ దళాల సిబ్బంది అభివృద్ధి కోసం పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు విరివిగా విరాళాలు ఇచ్చేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్, జిల్లా సైనిక్ బోర్డ్ చైర్మన్ మనజీర్ జిలానీ సామూన్ కోరారు. సోమవారం ఆయన ఛాంబర్‌లో ఈ నెల 7వ తేదీ సాయుధ ధళాల పతాక దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని సాయుధ దళాల పతాక దినోత్సవ స్టికర్స్, కార్ ఫ్లాగ్స్‌ను జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎస్ఆర్.రత్నరూతతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాయుధ సిబ్బంది అభివృద్ధి కోసం భారతీయ జెండా స్టికర్స్, కార్ ఫ్లాగ్స్‌ను, ఇతర వస్తువులను విక్రయించి నిధులు సేకరిస్తారన్నారు. ఫ్లాగ్ డే సందర్భంగా సేకరించిన నిధులను యుద్ధంలో మరణించిన వారి పునరావాసం కోసం ఉపయోగిస్తారన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పతాకదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



భారతీయ జెండా స్టిక్కర్స్, కార్ ఫ్లాగ్స్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

బడి ఈడు పిల్లలు ప్రతి ఒక్కరూ బడిలో ఉండాలని గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో స్పెషల్ అధికారి, తెలుగు గంగ ఎస్ఈ వెంకట రమణయ్య అన్నారు. సోమవారం మండలంలోని చాకరాజువేముల గ్రామంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఎంఇఒ కార్యాలయం వారు ఇచ్చిన రిపోర్టుపై ఆయన అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలన్నారు. ఈ నెల 11 నుంచి కేంద్ర ప్రభుత్వ బృందం వారు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారన్నారు. వీరి వెంట ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఈఓఆర్డి శ్రీనివాసులు, ఎంఇఒ-2 రామచంద్ర తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** తల్లిదండ్రులు వారి పిల్లలు బడిలో ఉండేలా చూసుకోవాలని పంచాయితీ రాజ్ ఎస్ఈ రామ్మోహన్ తెలియజేశారు. మండలంలోని వనిపెంట చెంచుగూడెం, చాగలమర్రి చెంచుకాలనీ, ఎస్‌టి కాలనీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇంటింటింకి తిరిగి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డ్రాపవుట్స్ లేకుండా చూసేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహబూబ్ దౌలా, ఏఈ కొండారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **పగిడ్యాల :** బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఎంపీడీవో వెంకటరమణ, ఎంఈఓ సుభాన్ అన్నారు. మండల కేంద్రం పగిడ్యాలలో బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం పగిడ్యాల బస్టాండ్‌లో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆళ్లగడ్డ : అవగాహన కల్పిస్తున్న అధికారులు

హంద్రీనీవా కాల్వపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు మండలంలోని మల్యాల దగ్గర ముచ్చుమరి ఎత్తిపోతల పథకం నుండి హంద్రీనీవాకు నీటిని తరలించే కాల్వపై బ్రిడ్జిని వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక జల వనరుల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ల కార్యాలయం, హంద్రీనీవా సుజల స్రవంతి ఈఈ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు. అనంతరం ఈఈ పురుషోత్తంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పి.పకీర్ సాహెబ్, టి.గోపాలకృష్ణ, సి.నాగన్న, వేణుగోపాల్, మాట్లాడుతూ మండలంలోని మల్యాల గ్రామంలో మాయలకుంట దారి అవుతల మల్యాల రైతులు దాదాపు 2 వేల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. కాలువపై తాత్కాలికంగా పైప్‌లైన్ వేయడంతో ముచ్చుమరి ఎత్తిపోతల పథకం నుండి భారీగా హంద్రీ నీవాకు నీటిని విడుదల చేయడంతో పైపులైను కొట్టుకుపోయిందన్నారు. అనంతరం ఈఈ మాట్లాడుతూ తక్షణమే ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమింపజేశారు. కార్యక్రమంలో మల్యాల గ్రామ రైతులు ఎల్లనాయుడు, శ్రీనివాసులు, గూడన్న, రాము, నాగరాజు, శంకర్, వెంకటేశ్వర్లు, సుంకన్నలు పాల్గొన్నారు.



వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

శ్రీశైలం మండల సమస్యలు పరిష్కరించాలి : ఐఎఫ్‌టియు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

శ్రీశైలం మండలం సున్నిపెంటలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వాదం జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్‌లోని స్పందన కార్యక్రమంలో ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో జిల్లా డిప్యూటీ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సున్నిపెంటలో రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని, డ్రైనేజీ కాలువలు మరమ్మతులు చేయించాలన్నారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో గైనకాలజీ మహిళా డాక్టర్‌ను నియమించి ఆపరేషన్లు జరిగేలా చూడాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, మెడిసిన్ కొరత లేకుండా చూడాలని, కిడ్నీ రోగులకు హాస్పిటల్లో డయాలసిస్ మిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆటోమొబైల్ కార్మికులకు ఆటోనగర్ స్థలాన్ని కేటాయించి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. శ్రీశైలం ఐటిడిఎ పరిధిలో పని చేస్తున్న తాత్కాలిక ఉద్యోగస్తులు 19 మందికి జీతాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, వారికి జీతాలు చెల్లించేలా చూడాలన్నారు. శ్రీశైల దేవస్థానం పరిధిలో తోటమాలి కాంట్రాక్ట్ కార్మికులు కార్తికేయ ఏజెన్సీ కింద 150 మంది పని చేస్తున్నారని, గత ఆరు నెలల నుంచి వారికి జీతాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే జీతాలు చెల్లించాలన్నారు. సుండిపెంట గ్రామంలో కొంతమంది నిరుపేదలు ఉన్న గుడిసెలు పడేసుకుని ఇల్లు కట్టుకుంటున్న క్రమంలో అధికారులు నిర్మాణాలు అపివేశారని, తక్షణమే అనుమతులు ఇవ్వాలని కోరారు. గిరిజన గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలని, అన్ని గిరిజన ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని, సంక్షేమ హాస్టల్లో మెరుగైన పౌష్టికాహారాన్ని అందించేలా చూడాలన్నారు. స్పందించిన డిప్యూటీ కలెక్టర్ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీనిచ్చారని తెలిపారు.



నంద్యాల డిప్యూటీ కలెక్టర్‌కు వినతిని అందచేస్తున్న వై.ఆశీర్వాదం



మాట్లాడుతున్న జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ రెడ్డి

సంక్షేమ పథకాలు ఆదర్శనీయం: వైసిపి

ప్రజాశక్తి - ప్యాపిలి : రాష్ట్రంలో సిఎం జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పక్క రాష్ట్రాల సిఎంలు ఆదర్శంగా తీసుకుంటున్నారని జడ్పిటిసి శ్రీరామరెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణమూర్తి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ పుల్లారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బోరా మల్లికార్జున రెడ్డి, మాజీ జెడ్పిటిసి దిలీప్ చక్రవర్తిలు పేర్కొన్నారు. సోమవారం ప్యాపిలిలోని సచివాయలం-2 పరిధిలో ఈఓఆర్‌డి బాలకృష్ణ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వైసిపి జెండాను ఆవిష్కరించి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ వైసిపికి పెరుగుతున్న ప్రజాధరను చూసి ఓర్వలేక టిడిపి నేతలు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో గండికోట రామంజి, మస్తాన్, బోరెడ్డి రఘు, బాబాసాహెబ్, సోమశేఖర్, నిజాం, శీనువాసులు, రాజా మురళి, సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

మహిళపై దాడి - కేసు నమోదు

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన మహిళ జంగిటి వరాలుపై దాడి చేసిన భక్తులపై కేసు నమోదు చేసినట్లు నందివర్గం ఎస్సై రామాంజనేయరెడ్డి సోమవారం తెలిపారు. వివరాలు.. రామకృష్ణాపురం గ్రామానికి చెందిన జంగిటి వరాలుకు ఇంటి పక్కన ఉన్న బుడిగి మద్దయ్య ఇంటి గోడపారు పొత్తు విషయంలో తన వద్ద డబ్బులు లేవని, నువ్వే కట్టించాలని, తరువాత డబ్బులు ఇస్తానని చెప్పాడు. దీంత జంగిటి వరాలు సొంత డబ్బులతో గోడ కట్టించింది. డబ్బులు ఇవ్వాలని ఈ నెల 1న రాత్రి 8 గంటల సమయంలో జంగిటి వరాలు డబ్బులు అడిగినందున బుడిగి మద్దయ్య అతని భార్య పద్మావతి, వారి దాయాదులు రాజనాల రమణమ్మ, ఆమె భర్త పుల్లయ్యలు కలిసి దౌర్జన్యంగా నానా దుర్భాషలాడి, చీర పట్టుకుని లాగి కొట్టినారని జంగిటి వరాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గుండెపోటుతో టిడిపి కార్యకర్త మృతి

- నివాళ్లులు అర్పించిన ధర్మవరం గౌతంరెడ్డి

ప్రజాశక్తి - బేతంచర్ల : బేతంచెర్ల మండలం సీతారాంపురం గ్రామం నివాసి టిడిపి నాయకుడు, జి.బ్రహ్మయ్య(50) గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి తనయుడు గౌతమ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వర రెడ్డి, ఉన్నం ఎల్లనాగయ్యలు గ్రామానికి చేరుకుని బ్రహ్మయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బ్రహ్మయ్యకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సీతారాంపురం మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళు లర్పిస్తున్న నాయకులు





స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎస్ఐ దంపతులు

దుర్గా భోగేశ్వర ఆలయంలో కార్తీక సందడి

ప్రజాశక్తి - గడివేముల : దక్షిణ కాశిగా పేరుపొందిన దుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానం కార్తీకమాసం మూడవ సోమవారం భక్తులతో ఆలయం కిటకిటలాడింది. భక్తులు కోనేరులలో స్నానాలు ఆచరించి కార్తీక దీపాలను వెలిగించారు. అనంతరం క్యూలైన్‌లో వెళ్లి శివునికి అభిషేకలు నిర్వహించారు. భక్తులకు సత్రాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఆలయ చైర్మన్ సునీల్ కుమార్ రెడ్డి, ఆలయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. గడివేముల ఎస్సై బిటి వెంకటసుబ్బయ్య దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రమణ, అర్చకులు శ్యామ్ సుందర్ శర్మ, గిరిధర్ శర్మ, ధర్మకర్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాల మైదానాన్ని కాపాడాలి :ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - పాణ్యం : పాణ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 0.54 సెంట్ల మైదానం కబ్జాకు గురి కాకుండా కాపాడాలని ప్రజా సంఘాల నాయకులు, ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటాద్రి, ప్రతాప్ అధికారులను కోరారు. సోమవారం స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌కు వారు వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ పాఠశాల మైదానం వెంట వెలసిన బంకులన్నీ తొలగించి నాడు-నేడు కింద చేపట్టిన ప్రహరీ నిర్మాణం మధ్యలోనే అపేశారని, ఇటీవల మైదానంలో కొద్ది భాగం కంచె వేసి మిగిలిన భాగం వదిలివేయడం వెనుక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. సంబంధిత అధికారులు షాప్‌లన్నీ తొలగించి కంచె బయట వున్న 0.54 సెంట్ల స్థలాన్ని కాపాడాలని కోరారు.

అమ్మఒడికి జగన్ రెడ్డి తూట్లు : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : అమ్మఒడి పథకానికి సైకో జగన్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తుమ్మలపెంటలో జరిగిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ ప్రజా వేదిక కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు ఎం.రామేశ్వర్ రెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి వైసిపి వైఫల్యాలను వివరిస్తూ, భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మఒడి పథకానికి అనేక నిబంధనలు పెట్టి చాలా మందికి రాకుండా చేశారన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు రావడం తథ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అమర్నాథ్ రెడ్డి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే



ముస్లిం మైనార్టీల అభివృద్ధి శూన్యం

- శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

వైసిపి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి, అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు శూన్యమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్ అన్నారు. సోమవారం పట్టణంలోని రామలింగారెడ్డి కళ్యాణ మండపంలో నియోజకవర్గస్థాయి ముస్లింల ఆత్మీయ సమ్మేళనం మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీలను మోసపూరిత మాటలు, హామీలతో వైసిపి ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. టిడిపి హయాంలో 3 లక్షల మందికి దుల్హన్ పథకం ఇవ్వగా, ఈ ప్రభుత్వం నిబంధనలను సాకుగా చూపి షాది ముబారక్ పేరుతో కేవలం 3 వేల మందికి ఆర్థిక సహాయం అందించారన్నారు. బిజెపితో వైసిపికి విడదీయరాని అనుబంధం ఉందని, ఆ పార్టీతో టిడిపికి సంబంధాలు ఉన్నాయని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కేసుల భయంతోనే భాజపాకు అన్ని విధాలుగా జగన్ పార్లమెంట్లో సహకరిస్తూ మోడీ, అమిత్ షా ఏ పని చెబితే దాన్ని చేసేందుకు సిద్ధంగా ఉంటున్నారన్నారు.. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి 140 స్థానాలు గెలుచుకుంటాయని తెలిపారు. ముస్లింలు న్యాయానికి, ధర్మానికి అండగా ఉన్న పార్టీని ఆదరించాలన్నారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ వైసిపిది రాక్షస పాలన అని విమర్శించారు. ముస్లింలకు తెదేపా అన్ని విధాలుగా అండగా ఉంటుందని, వచ్చే ఎన్నికల్లో తమ పార్టీని ఆశీర్వదించి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మైనార్టీ శాఖ రాష్ట్ర కార్యదర్శి షరీఫ్ ఖాన్, కౌన్సిలర్ హుస్సేన్ బాషా, మాజీ జెడ్పిటిసి చాంద్ బాష, చాగలమర్రి మాజీ సర్పంచ్ ఆన్సర్ భాష, బిసి ఖాజా హుస్సేన్, కాంట్రాక్టర్ నన్నే బాయ్ గారి జిలాని తదితరులు పాల్గొన్నారు.



గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

సచివాలయాలను తనిఖీ చేసిన ఫైర్ అధికారి

ప్రజాశక్తి - వెలుగోడు : వెలుగోడులోని 1, 2, 3వ సచివాలయాలను జిల్లా ఫైర్ అధికారి జయన్న సోమవారం తనిఖీ చేశారు. ఆయన జిఇఆర్ (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో)లో భాగంగా సచివాలయాల పరిధిలోని బడి ఈడు పిల్లలపై ఫ్రీ సర్వే నిర్వహించారు. అలాగే మోత్కూరు, వేల్పనూరు గ్రామాల్లోని పాఠశాల విద్యార్థుల హాజరు పట్టికతో 30 ఇండ్లలో విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యారా లేక ఇంటి వద్దనే ఉన్నారా అనే అంశంపై తల్లిదండ్రులతో నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. సర్వేలో విద్యార్థులు అందరూ పాఠశాలకు హాజరయ్యారని తెలిపారు. ఈయన వెంట ఎంపీడీవో అమానుల్లా, ఎంఈఓ బ్రహ్మం నాయక్ పాల్గొన్నారు.



సర్వే చేస్తున్న ఫైర్ అధికారి జయన్న

మద్దూరు సుబ్బారెడ్డి జీవితం ఆదర్శనీయం

ప్రజాశక్తి - నందికొట్కూరు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీమంత్రి మద్దూర్ సుబ్బారెడ్డి జీవితం ఆదర్శనీయమని శ్రీరామ టాకీస్ ఓనర్ మద్దూరు రామిరెడ్డి అన్నారు. సోమవారం బ్రాణకొట్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మద్దూరు సుబ్బారెడ్డి మనవడు మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దూరు హరిసర్వోత్తమ రెడ్డి ఆధ్వర్యంలో మద్దూరు సుబ్బా రెడ్డి 111వ జయంతి, బ్రాహ్మణకొట్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 62వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మద్దూరు రామిరెడ్డి, ఎంపీటీసీ కాజముద్దీన్, గ్రామ సర్పంచ్ మరియమ్మ హాజరై మద్దూరు సుబ్బారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులర్పించారు. అనంతరం మెరిట్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ పుల్లన్న, రిటైర్డు ఎంపీడీఓ రియాజుద్దిన్, అడ్వకేట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహానందిలో భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి - మహానంది : మహానంది పుణ్యక్షేత్రంలో కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం వైసిపి మండల నాయకులు ఒంటెద్దు వీరారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ పాల్గొని భక్తులకు అన్నదాన వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా అన్నదాన నిర్వాహకులు ఒంటెద్దు వీరారెడ్డి మాట్లాడుతూ మహానంది క్షేత్రానికి వచ్చిన వేలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమం గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమం ఎంతో సంతృప్తికరమన్నారు.



అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఈవో, ఎస్ఐ

8 నుండి నిరవధిక సమ్మె

5వ పేజీ తరువాయి.. అమలు చెయ్యాలని తీర్పునిచ్చినా ఇంతవరకు అమలు చేయలేదన్నారు. రిటైర్డ్ అయిన సందర్భంలో నామినల్ మొత్తం ఇవ్వడం వలన ఒంటరి మహిళలు, కుటుంబ ఆదరణ లేని వాళ్ళు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గత 46 సంవత్సరాల నుండి పని చేస్తున్న అంగన్వాడీలు సర్వీసులో ఉండి చనిపోతే కనీసం మట్టి ఖర్చులు కూడా ఇవ్వడం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 8 నుండి సెంటర్లని మూసివేసి నిరవధికంగా సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ లక్ష్మీదేవి, శాంత కుమారి, సువర్చల, సుజాత, శంషాద్ బేగం, చెన్నమ్మ, నాగలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** అంగన్వాడీల వేతనాల పెంపు, గ్రాట్యూటీ, పెన్షన్ అమలు తదితర సమస్యల పరిష్కారం కోసం ఈనెల 8 నుండి నిర్వహించే నిరవధిక సమ్మె నోటీసును మండలంలోని కొణిదెల గ్రామ సచివాలయం పంచాయతీ సెక్రెటరీ గోపాల్‌కు సిఐటియు ఆధ్వర్యంలో అందజేశారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కె.భాస్కర్ రెడ్డి, చంద్రకళ, హరిప్రియ, చెన్నమ్మ, దేవమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు. **మహానంది :** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మెలోకి వెళ్తున్న సందర్భంగా వివిధ శాఖల అధికారులకు నోటీసులు అందజేశారు. అంగన్వాడీ టీచర్లు లక్ష్మీ నారాయనమ్మ, నయోమి, మహేశ్వరి,కొండమ్మ, మరియమ్మ, నాగేశ్వరమ్మ, షాహిన్, జయమ్మ, రాజేశ్వరిలు పాల్గొన్నారు. **బనగానపల్లె :** ఈ నెల 8వ తేదీ నుండి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ నిరవధిక సమ్మె చేయనున్నట్లు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నిర్మల పేర్కొన్నారు. పట్టణంలో బనగానపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్వాడీ కార్యకర్తల సమావేశం జరిగింది. సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వెంకట లక్ష్మి, ఉపాధ్యక్షురాలు సరస్వతి, బనగానపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యదర్శి రోజా రమణి, అన్ని సెక్టార్ల సభ్యులు పాల్గొన్నారు.



బనగానపల్లె : మాట్లాడుతున్న యూనియన్ జిల్లా కార్యదర్శి నిర్మల